# ట్రాప్...  ట్రాప్...

దూరి నరసింహారెడ్డి



## ముసలి మేనేజర్ రంకు

ఇంటర్‌కమ్ మోగింది.

రిసెప్షన్‌లో పర్సనల్ కంప్యూటర్ ముందు కూర్చుని వున్న లయ రిసీవర్ తీసింది.

'హలో!' అంది అవతలి కంఠం.

లయ అలర్ట్ అయ్యింది. అది బాస్ గొంతు.

'చెప్పండి సార్! నేను లయని మాట్లాడుతున్నాను' అంది సీట్లోంచి కొంచెం ముందుకు వంగి.

'ఒక్కసారి పైకి రామ్మా! నిన్ను చూడాలి!' అంది అవతలి కంఠం.

లయ ఫోన్ పెట్టేసి పైకి లేచింది. ఆమెకు బెరుగ్గా వుంది. తొలిసారిగా బాస్‌ని కలవబోతున్నందుకు.

ఆ ఫైవ్‌స్టార్ హోటల్లో రెండు వారాల క్రితమే ఆమె రిసెప్షనిస్ట్‌గా చేరింది. ఆమె చేరినప్పుడు ఆ హోటల్ ప్రొప్రయిటర్ ఫారిన్ టూర్‌లో వున్నాడు.

ఇంతకు మునుపు వున్న రిసెప్షనిస్ట్ హటాత్తుగా మానేయడంతో హోటల్ మేనేజర్ హడావిడిగా ఇంటర్వ్యూలు కండక్ట్ చేసి లయని అపాయింట్ చేశాడు.

లయ అందంగా వుంటుంది. నవ్వితే పెదాలు విచ్చుకుని ఇంకా అందంగా వుంటుంది. గొంతు విప్పితే ఏక్‌తారా మీటినట్టుగా మృదువుగా వుంటుంది. నవ్వితే జలతరంగిణి మీటినట్టుగా గలగలమంటుంది. అందుకే జాయిన్ అయిన వెంటనే అందర్నీ ఆకట్టుకుంది లయ.

టాప్ ఫ్లోర్‌లోని ప్రొప్రయిటర్ సూట్‌లోకి అడుగుపెట్టింది లయ.

అది అతడి పర్సనల్ సూట్. అనుమతి లేనిదే ఎవరూ అడుగుపెట్టొకడదు. లోపల చల్లగా వుంది. ఎయిర్ కండిషన్డ్ మిషన్ల శబ్దం కూడా వినిపించనంత నిశ్శబ్దంగా వుంది. ఖరీదుగా వుంది. అడుగు పెడితే మాసిపోతాయేమో అన్నంత తెల్లటి కార్పెట్‌లతో పరిశుభ్రంగా వుంది. లోపల ఎవరూ లేకపోవడంతో చుట్టూ బెరుగ్గా చూస్తూ నిలబడింది లయ. నిమిషం తర్వాత బాత్‌రూమ్ తలుపు తెరుచుకుంది. మొలకు టర్కీ టవల్ చుట్టుకుని అతడు బయటకు వచ్చాడు. వెంట్రుకలు పూర్తిగా నెరిసిపోయినా అతడి శరీరంలో బిగి సడలిపోలేదు. నల్లగా-ఆరోగ్యంగా వున్నాడు. ఒంటి మీద నీటి బిందువులు అక్కడక్కడ జారుతుంటే వచ్చి లయ ఎదురుగా కూర్చున్నాడు.

'ఊఁ! నువ్వేనన్నమాట. అలా నిలబడ్డావేం. కూర్చోమ్మా!' అన్నాడు. కాలిమీద కాలేసుకుంటూ. లయ ఎదురుగా కూర్చుంది.

'నీ గురించి విన్నాను. బాగా పనిచేస్తావట! గస్టమర్‌ని ఇంప్రెస్ చేస్తావంట! గుడ్!' అన్నాడు. అతడి పొగడ్తకు లయ సన్నగా నవ్వింది.

'ఓహ్! నీ నవ్వు చాలా బాగుంది' అన్నాడతడు. లేచి పక్కనే వునన టీపాయ్ మీది స్కాచ్ బాటిల్ అందుకుని గ్లాస్‌లో పోసుకున్నాడు. దాన్ని సిప్ చేస్తూ, అటూ ఇటూ పచార్లు చేస్తూ ఆచితూచి మాట్లాడాడతడు.

'చూడమ్మా లయా! నేను ఒంటరి వాణ్ణి. భార్య పోయి అయిదేళ్ళవుతున్నా ఇంకా ఆమె జ్ఞాపకాలతో కుమిలిపోతున్నవాణ్ణి. కాఈ కదేమిటో- ఆ జ్ఞాపకాల్లో వుండుండి అంతరాయం. శరీరం మాట వినడం లేదు. వయసు మీదబడింది కానీ మనసు మీదపడలేదుగా. అందుకే నీలాంటి వాళ్ళు నన్ను ఆదుకోవాలి. ఉద్యోగం ఇచ్చినందుకు ఆమాత్రం సాయం చేయలేవా?' అన్నాడు.

లయకు అతడి భావం అర్ధమైంది.


'సార్!' అంది- సిగ్గుతో, అవమానంతో మొహం ఎర్రగా కందిపోతుంటే.

'తప్పులేదమ్మా! నేను చెబుతున్నానుగా. డ్యూటీలో ఇదీ ఒక గంట. చాలు. నీ కష్టం వుంచుకోను' అన్నాడు.

లయకు ఏడుపు తన్నుకొచ్చింది. మరొక్క క్షణం కూడా అక్కడ వుండకుండా తలుపు తెరుచుకుని పరుగెత్తి లిఫ్ట్‌లో కిందకు వచ్చింది.

ఆరాత్రి అన్నం తినలేదు. ఏడుస్తూ పడుకుంది. మరునటి రోజు మళ్ళీ పిలిచాడు బాస్.

'చూడమ్మా! నేనింక ఎన్నాళ్ళు బతుకుతాను చెప్పు? నువ్వు చిన్నపిల్లవి. జీవితంలో ఎన్నో చూడాలి. ఎన్నో సాధించాలి. అందుకు డబ్బు కావాలి గదా! అందుకే రూమ్ నెంబర్ 303లో అన్నీ ఏర్పాటు చేశాను. రిఫ్రిజిరేటర్, టీవీ, వాషింగ్ మెషీన్, బంగారం, పట్టు చీరలు, పాతికవేల డబ్బు.. అన్నీ నీకే. నీ పెళ్ళి ఖర్చు. అవన్నీ నీకు కావాలంటే



నా మాట వినాలి. ఒక్కసారి చాలు. నా బుజ్జి కదూ!' అన్నాడు. దగ్గరికి వచ్చి వడుము మీద చేయి వేశాడు. కిందికి జార్చి ఒత్తాడు. కళ్ళు భైర్లు కమ్మి వణికిపోయింది లయ.

అతడి నుంచి విడిపించుకుని పరుగెత్తుకుంటూ కిందకొచ్చేసింది.

ఇక అక్కడ పని చేయడం అసాధ్యమని గ్రహించి, తన తోటి రిసెప్షనిస్టు మాధవికి జరిగిందంతా చెప్పి ఏడుస్తూ ఇంటికెళ్ళిపోయింది. ఆ తర్వాత ఆ హోటల్ వైపు కన్నెత్తి కూడా చూళ్ళేదు.

అయితే ఆ ప్రొప్రయిటర్ లయను అంత సులువుగా ఒదలదల్చుకోలేదు. అతడి కన్ను ఏ ఆడదానిమీదైనా పడకుడదు. పడినా అతడికి వచ్చనే కూడదు. ఒకసారి వచ్చాక ఆమె పొందు కోసం ఏమైనా చేస్తాడతడు. అలా అతడు తన హోటల్‌లో పని చేసే రిసెప్షనిస్టులను ఎందరినో లొంగదీసుకున్నాడు.

** ** ** **

నెలరోజులు గడిచాయి. లయ ఇంకో ఫైవ్‌స్టార్ హోటల్‌లో రిసెప్షనిస్టుగా చేరింది. చేరాక వూరకే మాధవికి ఫోన్ చేసి ఆ విషయం చెప్పింది. అంతే! ఆ విషయం ఆ దుర్మార్గుడికి తెలిసిపోయింది. అంతే ఆమె పేరు మీద రెండు ఉత్తరాలు ఆమె పని చేస్తున్నా హోటల్ మేనేజర్‌కి చేరాయి.

రెండింటి సారాంశమొక్కటే. లయ క్యారెక్టర్ మంచిది కాదని.

మొదటి ఉత్తరంలో లయ వక్షస్థలం మధ్య ఓ వుట్టుమచ్చ వుందనీ, కావాలంటే చూసుకొండనీ వుంది. దీన్నిబట్టి అవతలి వ్యక్తికి తన శరీర పరిచయం ఉందనట్టుగా నిర్ధారించేట్లుంది. కాదని లయ హోటల్ మేనేజర్ వద్ద ఎలా నిరూపించుకొంటుంది?

రెండవ వుత్తరంలో చదవడానికి అసహ్యమైన భాషలో బూతులున్నాయి. తాను లయను పచ్చిగా ఎలా అనుభవించానో, లయ అందాల వివరాలెంటో అన్నీ...

దీంతో లయ ఒతి తిరుగుబోతని మేనేజర్ని ఒప్పించడంలో కృతకుడయ్యాడు–రాసినవారు.

అవన్నీ అబద్ధాలనీ నిరూపించుకోలేక నిస్సహాయురాలిగా ఆ ఉద్యోగం కూడా మానేసింది. లయకు ఈ వేధింపులు ఇంతటితో ఆగలేదు. లయ వుంటున్న వీథిలో ఇరుగుపొరుగు వారికి లయ గురించి అసభ్యంగా రాస్తూ ఉత్తరాలు రావడం మొదలెట్టాయి. దాంతో కనీసం గడప దాటి బయట కాలుపెట్టే పరిస్థితి కూడా దూరమయ్యింది.

ఓ రోజు లయ ఇంటికి ఫోన్ వచ్చింది. ఫోన్ తీయగానే మళ్లీ అదే గొంతు.

ఇప్పటికి ఆరు ఉద్యోగాలు మారి చివరకు ఇంట్లోనే నిరుద్యోగిగా వుంటున్నారట గదా! ఇప్పటికీ మించిపోయింది లేదు పాపా! నా పర్సనల్ సెక్రటరీ పోస్ట్ ఖాళీగానే వుంది. పదివేల రూపాయల జీతం. వెంటనే జాయిన్ అవచ్చు. లేదా...! అని ఫోన్ పెట్టేశాడు.

ఇంత జరిగాక కూడా ఆ మధ్య తరగతి కుటుంబం పోలీసులకు కంప్లయింట్ ఇచ్చే ధైర్యం లేక మూటా, ముల్లే సర్దుకుని ఊరొదిలి వెళ్లిపోయారు. ఎక్కడి కెళ్లారో..ఎక్కడున్నారో.